


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 05-08-2023 సంపుటి : 04 సంచిక : 295 పేజీలు : 8 వెల : రూ 3-00

# అంగళ్లు గ్రామంలో వైసిపి దాడులతో ఉద్రిక్తత



చిత్తూరు,ఆగస్ట్4: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టబోమని, పుంగనూరుకు వెళు తున్నా.. అక్కడ పుడింగి సంగతి తేలుస్తానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరిం చారు. పోలీసుల అండతో వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిప డ్డారు. ఈ సందర్భంగా కురబల కోటలో బాబు మాట్లాడుతూ.. వైసీపీ శ్రేణుల రాళ్ల దాడిలో గాయపడిన టీడీపీ కార్యకర్తలకు చికిత్స చేయించాలని టీడీపీ నేతలకు సూచిం చారు. ఇక్కడ ఒక రావణాసురుడు ఉన్నాడని, ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరిస్తు న్నానన్నారు. 'పులివెందులకే వెళ్లా ను.. ఇక్కడికి రాకూడదా?' అంటూ ప్రశ్నించారు. తానూ చిత్తూరు జిల్లాలోనే పుట్టానన్నారు. టీడీపీ కార్యాకర్తలపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూశారని మండిపడ్డారు. తాను బాంబులకే భయపడలేదని.. రాళ్లకు భయపడతానా? అని అన్నారు. వైసీపీ శ్రేణులు రాళ్లదాడి చేయడంతో ఎన్ఎస్‌జీ బలగాలు చంద్రబాబుకు రక్షణగా నిలబడ్డాయి. వైసీపీ దాడులకు తెగబడిందంటూ టీడీపీ కార్యకర్తలు చంద్రబాబుకు గాయాలు చూపించారు. మంత్రి పెద్దిరెడ్డి పతనం అంగళ్లు నుంచే ప్రారంభమైందని, పెద్దిరెడ్డి ఈరోజు నుంచి రోజులు లెక్కపెట్టుకో అంటూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబు మాట్లాడు తుండగానే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు రాళ్లు రువ్వారు. కాగా అన్నమయ్య జిల్లాలో ఉద్రిక్తతలు కొనసాగుతు న్నాయి. కురబల కోటలో టీడీపీ నేతలపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. పోలీసులు పక్కనే ఉన్నా రాళ్ల దాడిని నిలువరించలేక పోయారు. అటు బస్టాండ్ వద్ద టీడీపీ నేతపై వైసీపీ గూండాలు దాడులకు తెగబడ్డాయి. చంద్రబాబు పర్యటనకు వెళుతున్న టీడీపీ కార్యకర్త వద్ద నుంచి జెండాలు లాక్కున్నారు. విచక్షణారహి తంగా దాడి చేశారు. వెంటనే అప్రమ త్తమైన పోలీసులు వైసీపీ గూండాల నుంచి టీడీపీ కార్యకర్తను కాపాడారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని చంద్రబాబు అన్నారు. కురబలకోట మండలం, అంగళ్లులో యుద్ధవాతా వరణం నెలకొంది. చంద్రబాబు పర్యటనను అడ్డుకునేం దుకు వైసీపీ శ్రేణులు రోడ్డుపైకి వచ్చి నిరసన, రాస్తారోకో చేపట్టారు. చంద్రబాబు అంగళ్లుకు వచ్చే సమయానికి వైసీపీ కార్యకర్తలు మరింత రెచ్చిపోయి టీడీపీ కార్యకర్తలపై రాళ్ల దాడికి దిగారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వైసీపీ కార్యకర్తలు టీడీపీ బ్యానర్లను తొలగించారు. అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలపై దాడులు చేశారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల యాత్రకు వస్తున్న సందర్భంగా అడ్డుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాల్లోఉద్రిక్తత ఏర్పడింది. అంగళ్లు గ్రామంలో పరిస్థితి అదుపు తప్పింది. రణరంగంలా మారిన అంగళ్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీ ఛార్జ్ చేశారు. చంద్రబాబుకు స్వాగతం పలకడానికి వెళ్తున్న టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడులు చేశారు. పోలీసుల సమక్షంలోనే వైసీపీ కార్యకర్తల దాడులు చేశారు. టీడీపీ కార్యకర్తలు తిరగబడటంతో.. ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారు.

### పుంగనూరు పుడింగి సంగతి తేలుస్తా
### బాంబులకే బయపడలేదు..రాళ్లకు భయపడతానా?
### టిడిపి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పోలీసుల ప్రేక్షకపాత్ర
### మంత్రి పెద్దిరెడ్డి తీరుపై మండిపడ్డ చంద్రబాబు





# ఏపీలో త్వరలో కొత్త జోన్లు.. రాష్ట్రపతి ఉత్తర్వులపై సీఎస్ సమీక్ష



అమరావతి: రాష్ట్ర విభజన క్రమంలో స్థానికత, జోనల్ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ చేయాల్సిన నేపథ్యంలో రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ప్రతిపాదనపై ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినందున పాత జోనల్ విధానంలో మార్పులు చేసి కొత్త జిల్లాలను కలిపి కొత్త జోన్లు, మల్టీ జోన్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా రాష్ట్రపతి ఉత్తర్వుల సంఖ్య 1975కు సవరణ చేసేందుకు ప్రతిపాదిత అంశంపై జవహర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమీక్షలో సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్.. రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణకు సంబంధించి స్థానికత, ప్రతిపాదిత నూతన జోనల్ విధానం తదితర అంశాలను వివరించారు.ఇక, ఈ సమావేశంలో రాష్ట్ర పీఆర్అండ్ఆర్డీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి. కృష్ణబాబు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్,హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్త, అదనపు సీసీఎల్ఏ ఇంతియాజ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్ హరికిరణ్, న్యాయశాఖ కార్యదర్శి జి. సత్య ప్రభాకర రావు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్, జీఏడీ అదనపు కార్యదర్శి శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జగన్‌ది జైలు లైఫ్.. నాది కాలేజ్ లైఫ్: లోకేశ్

మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి పేద ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.వైకాపా నేతలపై వేసిన పరువునష్టం కేసు విషయమై కోర్టులో లోకేశ్ వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మంగళగిరి తెదేపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని జగన్ అధికారంలోకి వచ్చారని విమర్శించారు."జగన్‌ది జైలు లైఫ్ అయితే నాది కాలేజ్ లైఫ్. నేను ఏ ఆరోపణ చేసినా ఆధారాలతోనే చేస్తా. నేను తప్పు చేస్తే కచ్చితంగా మా నాన్నే జైలుకు పంపుతారు. సీఎం జగన్ ఓ నియంత.. తల్లిని, చెల్లిని బయటకు పంపారు. మాపై చేసిన ఆరోపణల్లో ఒక్కటీ నిరూపించలేకపోయారు. మేం ఏ తప్పూ చేయలేదు.. అందుకే ఒక్కటీ నిరూపించలేకపోయారు. జగన్ మాదిరిగా తండ్రిని అడ్డుపెట్టుకుని పత్రిక, వ్యాపారాలు చేయలేదు. చట్టాన్ని ఉల్లంఘించి కేసులు పెడితే ఊరుకునేది లేదు. నేనెవరినీ వదిలిపెట్టను.. మీడియాపైనా పరువునష్టం కేసులు పెడతాను" అని లోకేశ్ హెచ్చరించారు.



# రాహుల్‌కు ఊరటపై కాంగ్రెస్ హర్షం

### బిజెపి కుట్రలు ఫలించలేదన్న గిడుగు

విజయవాడ,అగస్టు4: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు వేసిన కేసులలో సుప్రీం కోర్ట్ స్టే ఇవ్వడం పట్ల ఏపీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హర్షం వ్యక్తం చేశారు. రాహుల్‌కు సుప్రీంలో న్యాయం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. న్యాయం గెలిచిందని.. బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయన్నారు. కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ ఎంపీ పదవిపై అనర్హత వేటు వేయడం, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించడం లాంటి దుర్మార్గమైన చర్యలకు బీజేపీ పూనుకుందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజల మనసు గెలుచుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఇండియా కూటమి అధికారంలోకి రాకుండా ఎవ్వరూ ఆపలేరని ఏపీపీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. కాగా.. 'మోదీ ఇంటిపేరు' పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది.

# కానిస్టేబుల్ రమేశ్ హత్య కేసు



విశాఖపట్నం,ఆగస్ట్4: జిల్లాలో కానిస్టేబుల్ రమేష్ హత్య కేసును ఎంవీపీ పోలీసులు ఛేదించారు. కానిస్టేబుల్ హత్య కేసులో ఆయన భార్య శివానియే నిందితురాలిగా తేల్చారు. ప్రియుడి మోజులో పడి కావాలనే భర్తను హత్యచేయించినట్లు విశాఖ సీపీ త్రివిక్రమ్ వర్మ వెల్లడించారు. అయితే మూడు రోజులు క్రితం కానిస్టేబుల్ రమేష్ అనుమానాస్పదంగా మృతి చెందాడని భార్య ఫిర్యాదు చేసినట్లు సీపీ తెలిపారు. ఎటువంటి గాయాలు లేకపోవడంతో పోస్ట్ మార్టంకు పంపించామని.. అయితే ఆ రిపోర్టులో రమేష్ ఊపిరి ఆడక చనిపోయినట్లు తేలిందని చెప్పారు. దీంతో కేసును లోతుగా విచారించగా భార్య శివాని యే ప్రియుడి కోసం భర్తను చంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకుకోసం ఆమె 2 లక్షలు సుపారీ ఇచ్చిందని కూడా సమాచారం. విశాఖకు చెందిన కానిస్టేబుల్ రమేష్‌కు, శివానికి పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే

### భార్యే అసలు హంతకురాలు
### ప్రియుడి మోజులో భర్తను చంపేందుకు కుట్ర
### తాగించి, దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య
### విచారణలో నిజాలు రాబట్టిన విశాఖ పోలీసులు

గత కొంతకాలం నుంచి శివాని.. రామారావు అనే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కూడా కొనసాగిస్తోంది. విషయం తెలుసుకున్న రమేష్.. చాలాసార్లు భార్యతో గొడవ పడ్డాడు. నీకు అంతగా అతడు నచ్చితే పిల్లలను తన వద్దే వదిలేసి ప్రియుడితో వెళ్లిపొమ్మని చెప్పాడు. కానీ శివానీ మాత్రం ప్రియుడితో పాటు పిల్లలు కూడా కావాలని మొండికేసింది. అందుకు రమేష్ అస్సలే ఒప్పుకోలేదు. దీంతో శివాని రమేష్ పై కోపం పెంచుకుంది. ఎలాగైనా సరే అతడి అడ్డు తొలగించుకొని ప్రియుడితో హాయిగా జీవించాలనుకుంది. ఈక్రమంలోనే అతడిని చంపేందుకు ప్రియుడు రామారావుతో ప్లాన్ వేసింది. ప్రియుడి స్నేహితుడు నీలా అనే వ్యక్తికి భర్తను చంపే పని అప్పజెప్పింది. అందుకోసం తన వద్ద ఉన్న బంగారం తాకట్టు పెట్టి మరీ లక్ష రూపాయలు ఇచ్చింది. ప్లాన్ ప్రకారమే మూడు రోజుల క్రితం భర్త రమేష్ కు ఫుల్లుగా మద్యం తాగించింది. ఆపై వీడియో తీసింది. అతడు నిద్రలోకి జారుకోగానే ప్రియుడికి, సుపారీ ఇచ్చిన నీలాకు ఫోన్ చేసింది. వెంటనే వారిద్దరూ ఇంటికి వచ్చారు. రామారావు బయటే ఉండి ఎవరూ రాకుండా చూడంగా.. నీలా మాత్రం శివాని సాయంతో ఇంట్లోకి చేరాడు. భార్య శివాని రమేష్ కాళ్లు పట్టుకోగా.. నీలా రమేష్ మొహంపై దిండు పెట్టి నొక్కి చంపాడు. ఆ తర్వాత నీలా, బయటే ఉన్న రామారావు అక్కడి నుంచి వెళ్లిపోయారు. భార్య శివానీ మాత్రం ఆమెకు ఏమీ తెలియనట్లు భర్త చనిపోయి నట్లు అందరికీ తెలిపింది.

### 'ప్రజలకు ఉపయోగపడే పనిచేస్తే పవన్‌ను పట్టించుకునేవారేమో'

విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విశాఖపట్నం ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ ఎందుకు యాత్ర చేస్తున్నాడో ఆయనకే తెలియదు అంటూ ఎద్దేవా చేశారు.కాగా, వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ వారాహి యాత్రను ప్రజలు కూడా పట్టించుకోవడం లేదు. పవన్.. ప్రజలకు ఉపయోగపడే ప్రయత్నం చేస్తే వారు పట్టించుకునేవారు అనుకుంటాను. ఏపీ అభివృద్ధి టీడీపీ నేతలకు కనిపించడం లేదా?. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసు.ఎయిర్‌పోర్టు, రహేజా మాల్ నిర్మాణ పనులు టీడీపీ నేతలకు కనిపించడం లేదా?.గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఏపని చేసినా శిలాఫలకంవేసి వదిలేశారు. కానీ, నిర్ణీత కాలంలో ప్రతీ పని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశిస్తారు. విశాఖ అభివృద్ధితో పాటు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల విషయంపై కూడా అధికారులతో చర్చించినట్టు వెల్లడించారు.

# ముందస్తు ఎన్నికల సంకేతాలు కనిపిస్తున్నాయి: పవన్ కల్యాణ్



మంగళగిరి: ఎన్నికల ఏడాదిలో అడుగు పెడుతున్నాం.. ముందస్తు ఎన్నికల సంకేతాలు కనిపిస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన క్రియాశీలక నేతలతో పవన్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాజా పరిణామాలు చూస్తుంటే ముందస్తు ఎన్నికలు రావొచ్చనిపిస్తోంద న్నారు."డబ్బు తీసుకుని సీట్లు ఇచ్చే సంస్కృతి జనసేనలో లేదు. సామాన్యుడిని రాజకీయాల్లోకి రానివ్వకూడదని వైకాపా భావిస్తోంది. వైకాపా దృష్టిలో రాజకీయం అంటే భయపెట్టడం, బెదిరించడమే. జనసేన నేతలకు త్యాగం, బాధ్యత జవాబుదారీతనం ఉండాలి. జనాల్ని దోచుకునే నేతలు కాదు, తమ సొమ్మును పంచే నేతలు కావాలి. డబ్బుతో ఓట్లు కొనమని నేను చెప్పడం లేదు. కానీ, నాయకులు కావాలంటే ఖర్చు పెట్టి తీరాలి.. తప్పదు. రూపాయి ఖర్చు చేయకుండా ఎవరూ నాయకులు కాలేరు. వచ్చే 25 ఏళ్ల గురించి ఆలోచించే నేతలు కావాలి. భావితరం గురించి ఆలోచించే నేతలు వేరే పార్టీల నుంచి వస్తే ఆహ్వానిస్తాం. మంచి వారినే పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం.. అలాంటి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు" అని పార్టీ నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు."జగన్ పాలించడానికి అనర్హుడు. అటువంటి వ్యక్తిని గద్దె దించాలి. దిష్టి బొమ్మను ఊరేగిస్తే మన వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టారు. భాజపా నాయకులపై పోలీసులు దాడి చేస్తే నేను స్పందించా. జనసేన నాయకులపై దాడి జరిగితే కనీసం స్పందించరా? ఎన్డీయే సమావేశంలో మనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో చూశారు. నిజాయతీగా పని చేస్తే గుర్తింపు అదే వస్తుంది. ఎన్నో తట్టుకుని ప్రజల కోసం నేను నిలబడ్డా. ఒక్కసారి మాట ఇస్తే కంఠం తెగి పడే వరకు అలాగే ఉంటా. భవిష్యత్తులో జనసేన ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు చేస్తాం. నా దేశం కోసం పని చేస్తున్నా అని అనుకోవాలి. జగన్, ఆయన అనుచరులు మానవవనరులను దోపిడీ చేస్తున్నారు.

# సంపాదకీయం

శనివారం 05-08-2023

## విపక్షాలకు అసలైన పరీక్ష

ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ఐక్యతారాగాన్ని వినిపిస్తున్న ప్రతిపక్షాలు మొదటి పరీక్ష సిద్ధంగా ఉంది. ప్రతిపక్షాల ఐక్యత నేతి బీరలో నెయ్యి మాదిరే అంటూ ఎద్దేవా చేస్తున్న అధికార కూటమికి తమ బలం ఏంటో నిరూపించే అవకాశం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు (గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ) ప్రతిపక్షాల ఐక్యతకు తొలి పరీక్ష పెడుతోంది. పెద్దల సభలో తగినంత సంఖ్యాబలం లేని అధికార కూటమిని ఆత్మరక్షణలో పడేయడమే కాదు, బిల్లును ఓడించి చెక్ పెట్టే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తంగా బిల్లు పాసైనా, ఓడిపోయినా.. తన సమస్యను లోకం సమస్యగా మార్చిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రం రాజకీయ చతురతకు, తెలివితేటలకు ఉదాహరణగా నిలిచారు.దేశ రాజధాని ఢిల్లీ నగరం పూర్తిస్థాయి రాష్ట్రం కాదు. అలాగని పూర్తిగా కేంద్ర పాలిత ప్రాంతం కూడా కాదు. అసెంబ్లీ ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంగా చెప్పవచ్చు. ఢిల్లీలో శాంతిభద్రతలు సహా మరికొన్ని అంశాలపై పెత్తనం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికే ఉంటుంది. కొన్ని పాలనాపరమైన విషయాలకు మాత్రమే ఢిల్లీ ప్రభుత్వానికి ఉంటుంది. ఢిల్లీ ప్రభుత్వానికి అధిపతిగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లెఫ్టినెంట్ గవర్నర్ అధికారం చెలాయిస్తూ ఉంటారు. ఈ అధికార విభజనకు సంబంధించిన అన్ని అంశాలు "గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ చట్టంలో పొందుపరిచి ఉన్నాయి. అధికార విభజన విషయంలో సందిగ్ధత ఉన్న ప్రతి సందర్భంలో కేంద్రం ఈ చట్టాన్ని సవరించుకుంటూ వెళ్తోంది. తాజాగా ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్నతాధికారుల బదిలీల విషయంలో ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విభేధాలు తలెత్తాయి. చివరకు ఈ అంశం భారత సర్వోన్నత న్యాయస్థానానికి చేరుకుంది. ఇందులో రాజ్యాంగపరమైన అంశాలు కూడా ముడిపడి ఉన్నందున రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. చివరకు ఈ ఏడాది మే నెలలో తీర్పునిస్తూ.. ఉన్నతాధికారుల నియామకాల నిర్ణయాధికారం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే.. అంటే ఢిల్లీ సర్కారుకే ఉంటుందని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉండదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది మే 11న తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన రోజుల వ్యవధిలోనే, అంటే మే 19న కేంద్రం ఉన్నతాధికారుల నియామక, బదిలీ అధికారాలను లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెడుతూ ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఏ ఆర్డినెన్సునైనా 6 నెలల్లోగా పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్ట రూపం తీసుకురావాల్సి ఉంటుంది కాబట్టి.. ఈ వర్షాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు తీసుకొచ్చింది. మంగళవారం కేంద్ర హోంమంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టడం ద్వారా దానికి చట్ట రూపం తీసుకొచ్చే ప్రయత్నం మొదలైంది.చట్టంలో తీసుకొచ్చిన మార్పులు, చేర్పులు, సవరణలు పెద్దవేమీ కాదు. లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాన్ని నిర్వచించే చోట "లెఫ్టినెంట్ గవర్నర్ విచక్షణ మేరకు నడచుకోవాలి అనే పదం ఉన్న చోట "లెఫ్టినంట్ గవర్నర్ పూర్తి విచక్షణ మేరకే వ్యవహరించాలి అనే పదాన్ని చేర్చారు. దాంతో మొత్తం అర్థమే మారిపోతోంది. 2023 మే 19న తీసుకొచ్చిన ఆర్డినెన్సుతో పోల్చితే ఇది లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని ఎక్కువ అధికారాలు కల్పిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ద్వారా ఏర్పాటైన ఏదైనా బోర్డు లేదా కమిషన్‌కు ఆఫీస్ బేరర్లు, సభ్యులు లేదా అధిపతులను నియమించే అధికారం కూడా లెఫ్టినెంట్ గవర్నర్ చేతికి రానుంది. బిల్లు ఆమోదం పొందినట్లయితే, ఢిల్లీ మహిళా కమిషన్, ఢిల్లీ జల్ బోర్డు లేదా ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (డీఈఆర్‌సీ) వంటి సంస్థల అధిపతుల నియామకాన్ని కూడా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ద్వారా తెచ్చుకున్న అధికారాలను లాగేసుకుంటున్న ఈ ఆర్డినెన్సును పాలక ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ బిల్లు పూర్తిగా అప్రజాస్వామికం, చట్ట విరుద్ధం అంటూ వ్యాఖ్యానిస్తోంది. ఈ బిల్లు ఢిల్లీ ప్రజలపై దాడి అని, న్యాయవ్యవస్థను అవమానించడమే కాకుండా సమాఖ్య వ్యవస్థకు ముప్పు ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి దానిని ఓడించాలని కోరుతూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఏకంగా వివిధ రాష్ట్రాలు పర్యటించి మరీ ఆయా రాష్ట్రాల్లో పార్టీలు, పాలకుల మద్దతు కోరారు. కేజ్రీవాల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినవారిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కూడా ఉన్నారు. బిల్లును ప్రవేశపెట్టిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తన చర్యను సమర్థించుకుంటోంది. ఢిల్లీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికి తీస్తున్న విజిలెన్స్ విభాగ అధిపతులను ఢిల్లీ ప్రభుత్వం బదిలీ చేస్తోందని, తద్వారా తమ అవినీతి, అక్రమాలు బయటకు రాకుండా చేస్తోందని కేంద్రం చెబుతోంది. ఈ పరిస్థితుల్లో ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలపై అధికారం లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లో ఉండడమే ఉత్తమమని పేర్కొంటోంది.వాస్తవానికి ఈ బిల్లు రాజకీయంగా బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య నెలకొన్న విభేధాల నుంచి పుట్టింది. బిల్లు పాసవ్వాలంటే తగినంత సంఖ్యాబలం కావాలి. లోక్‌సభలో బీజేపీకి తిరుగులేని మెజారిటీ ఉంది కాబట్టి పాసవ్వడం అక్కడ అసలు సమస్యే కాదు. కానీ చిక్కంతా పెద్దల సభగా చెప్పుకునే రాజ్యసభలోనే. అక్కడ బిల్లును సొంత బలంతో అడ్డుకునే సత్తా ఆమ్ ఆద్మీ పార్టీకి లేదు. మొత్తం 245 మంది సభ్యుల రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం కేవలం 10 మాత్రమే. బీజేపీ బలం 93. కానీ బిల్లు పార్లమెంటు ముందుకొచ్చాక సమస్య ఆప్-బీజేపీది మాత్రమే కాదు. రాజ్యసభలో ప్రాతినిధ్యం కల్గిన ప్రతి పార్టీ తన వైఖరిని చాటుకునే అవకాశం ఉంటుంది. బీజేపీ సొంత బలం 93 కాగా మిత్రపక్షాలు, నామినేటెడ్ సభ్యులతో కలుపుకుంటే అధికారపక్షం బలం 111కు చేరుకుంటుంది. బిల్లు పాస్ అవ్వాలంటే కావాల్సిన మొత్తం సభలో హాజరైనవారిలో సగం కంటే కనీసం ఒక్క ఓటైనా ఎక్కువ రావాలి. 245లో 7 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అంటే మిగిలింది 238 మంది. ఓటు వేసే సమయానికి మొత్తం అందరూ సభలోనే ఉన్నారనుకుంటే.. 119 మ్యాజిక్ ఫిగర్ అవుతుంది. అంటే 120 ఓట్లు బిల్లుకు అనుకూలంగా ఉంటే పాసవుతుంది. అధికార కూటమి 111 మందితో 9 ఓట్ల దూరంలో ఆగిపోయింది.ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తానికి ఈ అంశాన్ని యావద్దేశ సమస్యగా మార్చి ప్రతిపక్ష కూటమి మద్దతు కూడగట్టగలిగారు. ఈ మధ్యనే 26 పార్టీలతో ఎ.ఔ.ఆ.ఎ.ం పేరుతో ఏర్పడ్డ కూటమి మొత్తం సంఖ్యాబలం రాజ్యసభలో 99. అందులో 33 మంది కాంగ్రెస్, 13 మంది తృణమూల్ కాంగ్రెస్, చెరో 10 మంది డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులున్నారు. అధికార-ప్రతిపక్ష కూటములతో సంబంధం లేని తటస్థ రాజకీయ పార్టీలు సైతం రాజ్యసభలో ఉన్నాయి. వాటి సంఖ్యాబలం 28. అందులో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ)కి చెరో 9 మంది సభ్యులున్నారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు 7, తెలుగుదేశం, జనతాదళ్ (సెక్యులర్), బహుజన్ సమాజ్ పార్టీలకు తలా ఒక సభ్యుడు సభలో ఉన్నారు. అయితే తటస్థ పార్టీల్లో బీజేడీ, వైఎస్సార్సీపీలు తమ వైఖరి ముందే ప్రకటించాయి. రెండు పార్టీలూ బిల్లుకు సానుకూలంగా ఓటేస్తామని చెప్పాయి. అంటే బిల్లుకు సానుకూలంగా ఎన్డీఏ కూటమి 111 ఓట్లకు తోడు బీజేడీ (9), వైఎస్సార్సీపీ (9) ఓట్లను కలిపితే మొత్తం సంఖ్య 129కి చేరుకుంది.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చెయాలి.

### సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్ :-రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న 57,132, 680 జీవోలను అన్ని జిల్లాలలో అమలు చేయాలని రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు జీవో నెంబర్ .132. ప్రకారం.పిఎఫ్., ఈఎస్ఐ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నా అమలు చేయలేదనీ స్వచ్ఛభారత్ కార్మికులకు కూడా పిఎఫ్, ఈఎఫ్ఐ అమలు చేయాలని జీవో నెం 680 .ప్రకారం ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఏపీ గ్రామ పంచాయితీ స్వచ్ఛ భారత్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు . ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి, యేసు రత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. బాల వెంకట్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ కార్మికులకు జీతాలు ఇవ్వని గ్రామ సర్పంచులు, అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.గత 6 నెలల నుంచి 18నెలల వరకు ఉన్న బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు , రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు టెండర్లతో సంబంధం లేకుండా కార్మికులను విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. మన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తున్నామని అన్నారు.అనంతరం డిపిఓ మంజుల వాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు పది రోజుల్లో వారి వారి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిమ్మరాజు స్వచ్ఛభారత్ యూనియన్ జిల్లా నాయకులు సుబ్బరాయుడు, హనుమంతు, త్యాగరాజు, నాగన్న, దేవదాసు, సుభద్రమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వలి తో పాటు జిల్లా వ్యాప్తంగా 29 మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అవార్డు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 :-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఆవిర్భావ దినోత్సవము సందర్భముగా మరియు 60 వసంతములు పూర్తి చేసుకొని 61వ వంసతములోనికి అడుగిడుతున్న శుభసందర్భముగా విజయవాడ నందు పత్రోత్సవముల వేడుకలు ఘనముగా నిర్వహించడము జరిగినది. ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ? వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు హాజరయినారు. ముఖ్యమంత్రి మరియు సహకార శాఖ మరియు వ్యవసాయ శాఖమాత్యులు శ్రీ కాకాని గోవర్ధన రెడ్డి గారి ఆధ్వర్యములో మొట్టమొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించడము జరిగినది. తదుపరి ఈ యొక్క వేడుకలలో రాష్ట్రంలోనే 5వ అతి పెద్ద బ్యాంకుగా రూపుద్దిదుకొన్న మన కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకునకు వరుసగా 3వ సారి రాయలసీమలో ఉత్తమ సహకార కేంద్ర బ్యాంకుగా ఎంపిక కాబడి గౌ? వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా అవార్డు మరియు లక్షన్నర రూపాయల నగదు బహుమతిని బ్యాంకు పర్సన్ ఇంచార్జి కమిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి ఎస్.వి. విజయ మనోహరి గారు మరియు ముఖ్యకార్యనిర్వహణాధికారి శ్రీ పి. రామాంజనేయులు గార్లు అందుకోవడం జరిగినది.ఈ యొక్క ఆప్కాబ్ వత్రోత్సవ వేడుకలకు బ్యాంకు తరపున పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులు శ్రీ గుండం సూర్యప్రకాష్ రెడ్డి , శ్రీ సీమ సుధాకర్ రెడ్డి , నాసారి వెంకటేశ్వర్లు , శ్రీమతి వెంకటేశ్వరమ్మ , శ్రీ కె. వెంకట రమణా రెడ్డి గారు, శ్రీ మూలంటి రాఘవేంద్ర హాజరయినారు.ఈ సందర్భముగా బ్యాంకు పర్సన్ ఇంచార్జి కమిటీ ఛైర్పర్సన్ శ్రీమతి ఎస్.వి. విజయ మనోహరి గారు మాట్లాడుతూ వరుసగా 3వ సారి రాయలసీమలో ఉత్తమ సహకార కేంద్ర బ్యాంకుగా అవార్డు మరియు నగదు బహుమతిని గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషదాయకమని తెలియచేయడం జరిగినది. రాబోవు సంవత్సరాలలో బ్యాంకును రాష్ట్రములోనే ఉత్తమ స్థానానికి తీసుకొనిరావుటకై బ్యాంకు పాలకవర్గ సభ్యులు, సీనియర్ అధికారులు మరియు బ్యాంకు సిబ్బంది సహకరముతో కృషి చేస్తానని తెలియచేసినారు.

## కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లు

### బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ

### మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్ :- కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన స్టిక్కర్లు అంటించుకుని పంపిణీ చేస్తున్నారని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ ఆరోపించారు. నంద్యాలలో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా సమీక్ష సమావేశం స్థానిక సూరజ్ గ్రాండ్ లో బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాజీ మాట్లాడుతూ బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని ముస్లిం వర్గాలను కలుస్తున్నామని, వెనుకబడిన దూదేకుల,నూర్ భాషా తదితర సంఘాలను కలిసి వారి అభ్యున్నతికి పాటుపడేది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్కటే అనివివరిస్తున్నామన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని ఆరోపించారు. కేంద్రం అందిస్తున్న పథకాల పేర్లు కూడా తెలియని వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాల నుండి కేంద్రం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని, కరోనా సమయంలో 1600 కోట్లతో వ్యాక్సిన్ ఉచితంగా అందజేసిందని, ఇటువంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మోడీ చేశారని ఆయన వివరించారు. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలకు మోడీ ఆర్థిక సహాయంఅందించారని పేర్కొన్నారు. ఎన్ఆర్సిని అమలు చేసి ఏ ఒక్క ముస్లిం మైనారిటీనైనా దేశం నుండి పంపించారా అని ఆయన ప్రశ్నించారు. మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ప్రచురించి నేడు విడుదల చేయడం జరిగిందని, ఈ కరపత్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మోడీ చేస్తున్న పథకాలను వారికి వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ముస్లిం మైనారిటీలకు బిజెపి పార్టీ వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లాలోని క్రీడాకారులు మరియు క్రీడాకారినిలు వివిధ రంగాలలో నిష్ణాతులైన వారి నుండి వైఎస్సార్ లైఫ్ టైం అచవ్మెంట్ అవార్డు లకు అర్హత ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరానికి సం బంధించి అవార్డుల ప్రదానానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నరు. కళలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ట్రేడ్ అండ్ ఎడ్యుకేషన్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీసెస్, క్రీడలుతదితర రంగాల్లో జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ప్రతిభ చాటిన వారు దర ఖాస్తులు చేసుకోవచ్చు స్వచ్ఛంద సంస్థలు, సొసైటీలు దరఖాస్తు చేసుకోవచ్చు . తమ ప్రతిభను ఒక పేజీలో క్లుప్తంగా తెలియజేస్తూ ఈ మెయిల్ కు వివరాలను సమర్పించాలి. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 20 వ తేదీ లోపు పంపాలని సూచించారు.

## నరసాపురం పిహెచ్సి ఆవరణంలో పిచ్చి మొక్కలుఇబ్బందుల్లో రోగులు





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్:- రుద్రవరం మండలం నరసాపురం పిహెచ్సి ఆవరణ మంతా పిచ్చి మొక్కలతో నిండి ఉంది. తద్వారా ఆసుపత్రికి రోగులు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం రోగులతో నిండి ఉండే ఆసుపత్రి ఆవరణంలో ఇలా పిచ్చి మొక్కలు ఉండడం వల్ల విష పురుగులు సంచరించే అవకాశం ఉందని రోగులు పేర్కొంటున్నారు. ఆస్పత్రి ఆవరణంలోనీ పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కుందూనది నుండి ఇసుక రవాణాను అరికట్టండి సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్ :-కుందూనది నుండి ప్రొక్లైన్లు పెట్టి రోజు 200 ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని వెంటనే అరికట్టాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకృద్దీన్ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ సహయ కార్యదర్శి జి. సోమన్న. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. సుబ్బరాయుడు. ఎఐటీయూసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని కుందూ నదిలో అక్రమంగా ట్రాక్టర్ తో ఇసుక రవాణాను తరలిస్తున్న ప్రాంతాలను శుక్రవారం సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించారు .వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా లోని అనేక ప్రాంతాలతో పాటు కుందూ నది. చెరువుల ద్వారా వాగులలో ఉన్న ఇసుకను అధికార పార్టీ నాయకులు తన అనుచరులతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు . నంద్యాల జిల్లా కలెక్టర్ గారు అవినీతి రెవెన్యూ అధికారులపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వానికి గండి కొట్టే పద్ధతిలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న అక్రమ రవాణా చేస్తున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు చేయుడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి... జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 04 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా సాయుధ పోలీసు బలగాలు మరియు సివిల్ పోలీసులు కలిసి ఏర్పాటు చేసిన పెరేడ్ ( స్కాడ్ డ్రిల్) కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ ( స్కాడ్ డ్రిల్) యోగా,ఫిజికల్ ట్రైనింగ్ ఇలా ప్రతి శుక్రవారం ఏదో ఒకటి పెరేడ్ లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రతీ శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవియన్స్ డే నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ కు రాష్ట్రంలో ఉన్న మంచి పేరును ఇనుమటింపజేసేలాగ ప్రతీ ఒక్కరూ పని చెయ్యాలని సిబ్బందికి, అధికారులకు జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జి .వెంకట రాముడు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , నంద్యాల టౌన్ డీఎస్పీ సి.మహేశ్వర్ రెడ్డి , ఏ.ఆర్ డీఎస్పీ రంగముని ,ఆర్ ఐ . సుధాకర్ , నంద్యాల టౌన్ సీఐ లు ప్రభాకర్ రెడ్డి ,నరసింహులు ,రామకృష్ణ , ఇస్మాయిల్ ,నంద్యాల సబ్ డివిజన్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న కారు?ఏడుగురికి గాయాలు

కావలి నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారి వద్ద ఫ్లైఓవర్ పై ముందు వెళ్తున్న లారీని కారు ఢీ కొట్టింది. ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలతో పరిస్థితి విషమం గా వుంది. ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరు చిన్నారులున్నారు. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులు వున్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల నుండి తిరుమల దైవదర్శనానికి వెళు తుండగా ఘటన జరిగింది...

## కోటీ నలబైఅయిదు లక్షల కుటుంబాలకు జగనన్న సురక్ష సర్వే

### మంత్రి అమర్ నాథ్

అనకాపల్లి జగనన్న సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలో 15 వేల నాలుగు సచివాలయాల్లో కోటీ 45 లక్షల కుటుంబాలకు సంబంధించి సర్వే నిర్వహించామని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. నెలరోజుల పాటు జరిగిన జగనన్న సురక్ష పథకం ద్వారా 11 అంశాలకు సంబంధించి వివిధ సర్టిఫికెట్లను మంజూరు చేసామన్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్లో మాత్రవే మొట్టమొదటిసారిగా అత్యధిక మందికి సురక్ష పథకం ద్వారా లబ్ధి చేకూరిందని మంత్రి అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు.

## వంగపండు మూడవ వర్ధంతి

### పాల్గొన్న ఆర్ నారాయణమూర్

విశాఖపట్నం ప్రజా గాయకుడు వంగపండు ప్రసా ద్ రావు మూడవ వర్ధంతి కార్యక్రమం విశాఖ సాగర తీరంలో ఘనంగా జరి గింది. ఆర్కే బీచ్ పోలీస్ మెస్ వద్దగల ఆయన విగ్రహానికి పలువురు ప్రము ఖులు పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగపండు ఉష ఆధ్వ ర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆర్ నారా యణ మూర్తి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వంగపం డు ప్రసాదరావు మరణించి మూడు సంవత్సరాలు అయినప్పటికీ వారి పాటలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయ ని అన్నారు. పేదలు పేదరికం నుంచి బయటపడాలని అనే క జానపద పాటలు రచించి, చైతన్యం తీసుకు వచ్చిన వ్యక్తి వంగపండు ప్రసా దరావు అని కొనియాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం పోరాటం చేసిన వ్యక్తి వంగపండు ప్రసాదరావు అని గుర్తు చేస్తూ... స్టీల్ ప్లాంట్ పరిశ్రమను కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమం లోకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని కోరారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశా ఖ ఉక్కు పరిశ్రమ ను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థ లనే కొనసాగాలని డిమాండ్ చేశారు.

## ఖైదీలకు గంజాయి సరఫరా

### పోలీసుల అదుపులో నిందితుడు

విశాఖపట్నం విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీలకు మత్తు పదార్థాలు చేరవేస్తున్న నిందితుడు అరెస్ట్ అయ్యాడు. గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఆగడం లేదు. రోజు రోజుకూ గంజాయి అమ్మకాలు పెరుగుతూనే ఉన్నాయి. ఎంతలా అంటే ఏకంగా సెంట్రల్ జైలులో అమ్మకాలు జరిగేంతగా పెరిగిపోయాయి. విశాఖపట్నం లోని సెంట్రల్ జైలులో మత్తు పదార్థాలు కలకలం సృష్టించాయి. గంజాయి, గుట్కాలు గుట్టు చప్పుడు కాకుండా ఖైదీలకు చేరవేస్తున్న నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు.

# ఏపీలో డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్

విజయవాడ, ఆగస్టు 4, ఇక నుంచి డ్రైవింగ్ లైసెన్స్ ను మనం క్యారీ చేయక్కర్లేదు. పేపర్ డ్రైవింగ్ లైసెన్సు, పేపర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లకు ప్లాస్టిక్ కార్డులుండవు, అవసరం కూడా లేదు. పేపర్ లెస్ డిజిటల్ డ్రైవింగ్ లైసెన్ లు, డిజిటల్ ఆర్సీ కార్డుల దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ టేక్ అప్ చేసింది. డ్రైవింగ్ లైసెన్స్ లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డులను ప్రింట్ చేసి జారీ చేసే పాత విధానానికి స్వస్తి పలికి దేశంలోనే తొలిసారిగా డిజిటల్ కార్డుల జారీ విధానానికి శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా, ప్రపంచం డిజిటలైజేషన్ నేపథ్యంలో ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కీలక విధాన నిర్ణయం తీసుకుంది. డిజి లాకర్ తో పాటు ఎం- పరివాహన్ అప్లికేషన్ లో ఇవి అందుబాటులో ఉంటాయి. సాధారణంగా రవాణా శాఖ దరఖాస్తు చేసుకున్న వారికి, ప్రింటింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డులను సరఫరా చేస్తుంది. ఇందుకోసం దరఖాస్తుతో పాటు ఒక్కో డ్రైవింగ్ లైసెన్స్, లేక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కార్డుకు 200 రూపాయలు ఫీజు, 35 రూపాయల పోస్టల్ చార్జీలు వసూలు చేస్తోంది. శుక్రవారం నుంచి రవాణా శాఖ ఈ పాత విధానానికి ముగింపు పలికనుంది. మరోవైపు ఆ కార్డ్ ల కొరత వచ్చి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న 25 లక్షలకు పైగా డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డుల ప్రింటింగ్ జారీ చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవలే 33.39 రూపాయల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఇక శనివారం నుంచి డిజిటల్ డ్రైవింగ్ లైసెన్సు, డిజిటల్ ఆర్సీ కార్డుల విధానం అమల్లోకి రానున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ప్రకటించారు. ఇక నుంచి దరఖాస్తుతో కార్డు కోసం 200, పోస్టల్ చార్జీలకు 35 రూపాయలు వసూలు చేయరు. డిజి లాకర్ లేదా ఎం-పరివాహన్ అనే మొబైల్ అప్లికేషన్స్ లో వీటిని అందుబాటులో ఉంచుతున్నట్లు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్ లు డిజిటల్ ఆర్సీ కార్డులో జారి విధానం వాహనదారులకు సౌలభ్యంగా ఉంటుందని వారి నుంచి కార్డుల కోసం ఫీజులు కూడా వసూలు చేయమని అవసరమైన అన్ని కార్డులు డిజిలాకర్ విధానంలో మొబైల్ ఫోన్లో అందుబాటులో ఉంచుకుంటే సరిపోతుందని రాష్ట్ర రవాణా శాఖ భావిస్తోంది. తాజాగా రవాణా శాఖ లో తీసుకొచ్చిన డిజిటల్ డ్రైవింగ్ లైసెన్స్ లు, డిజిటల్ ఆర్సీ కార్డుల జారీ విధానం వాహనదారులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఎం కే సిన్హా. దరఖాస్తు దారుల నుంచి కార్డుల కోసం ఫీజులు కూడా వసూలు చేయం అన్న సిన్హా అవసరమైన అన్ని కార్డులు డిజిలాకర్ విధానంలో మొబైల్ ఫోన్లో అందుబాటులో ఉంచుకుంటే చాలన్నారు.

# రామచంద్ర రహస్యం ఏమిటో

తిరుపతి, ఆగస్టు 4,పదేళ్ల క్రితం ఆయనకు పెద్దగా నేము ఫేము లేదు. ఓ మధ్యతరగతి కుటుంబరావు. సామాన్యంగా బతికే కామన్‌మేన్. సీన్ కట్ చేస్తే 2019లో పుంగనూరు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు. అందరి కంట్లో పడ్డారు. అందరి నోళ్లలో నానారు. తాజాగా భారీ సభ పెట్టి భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భావాన్ని అట్టహాసంగా ప్రకటించారు. ఆయనే రామచంద్ర యాదవ్. అసలు ఎవరీ రామచంద్ర యాదవ్. గల్లీలో పెద్దగా పేరు ప్రతిష్టలు లేకపోయినా ఢిల్లీ లెవెల్లో మాత్రం చక్రం తిప్పుతారట ఈ రామచంద్రుడు. ఈయన తమిళనాడు శశికళకు బినామీ అని, పెద్ద లాబీయిస్టు అని రకరకాల పుకార్లు జనంలో షికార్లు చేస్తూ ఉంటాయి. వాటిలో వాస్తవమెంతో ఎవరికీ తెలియదు. అసలు ఈయన ఏ వ్యాపారాలు చేస్తారో, ఈయనకు ఏయే కంపెనీలు ఉన్నాయో?వాటి అడ్రస్సులు ఎక్కడో ఎవ్వరికి, ఎప్పటికీ తెలియవని చెప్పుకుంటుంటారు. ఈ రామచంద్ర రహస్యం ఏంటో అంతు పట్టక రాజకీయ పార్టీలు కూడా జుట్టు పీక్కుంటున్నాయిట. అంతులేని మిస్టరీగా మిగిలిన ఈయన ఎదుగుదల రహస్యం ఎవరికీ అంతుబట్టడం లేదట. ఒకప్పుడు అతి సామాన్యంగా బతికిన రామచంద్ర యాదవ్?ఇప్పుడు పుంగనూరులో కట్టుకున్న తన గృహ ప్రవేశాన్ని 30 రోజుల పాటు ధూంధాంగా జరిపి అందరిని అవాక్కయ్యేలా చేశారు. ఈ ప్యాలెస్ ప్రారంభోత్సవానికి యోగా గురు రాందేవ్ బాబా కూడా హాజరయ్యారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఇప్పుడు బోడే రామచంద్ర యాదవ్ వర్సెస్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నట్టు పొలిటికల్ ఫైట్ మారింది. వైసీపీలో సీనియర్ మంత్రిగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దాయనగా పేరున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో బీసీవై అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఢీ అంటే ఢీ అంటున్నాడు. రాజకీయ ఉద్దండుడు పెద్దిరెడ్డితోనే ఫైట్‌కు రెడీ అంటున్నాడు. అనూహ్యంగా ఏపీ పొలిటికల్ స్క్రీన్‌పై ఊడిపడ్డ రామచంద్ర యాదవ్ బ్యాక్‌గ్రౌండ్‌పై ఇప్పుడు చిత్తూరు జిల్లా రాజకీయాల్లో పెద్ద చర్చ రచ్చ జరుగుతున్నాయి. పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం దాసర్ల పల్లె ఆయన సొంత ఊరు. ఉద్యోగాలు వ్యాపారాలతో ఎలాగోలా ఎదిగాడు. నేము ఫేము వచ్చాక రాజకీయ బాట పట్టాడు. 2018 నుంచి సేవా కార్యక్రమాలు ప్రారంభించిన రామచంద్ర?ఆ తర్వాత నెక్స్ట్ లెవెల్ అయిన రాజకీయాల్లో కాలు పెట్టారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పుంగనూరు నుంచి బరిలో దిగిన రామచంద్ర యాదవ్ మంత్రి పెద్దిరెడ్డిని ఢీకొన్నారు. 16 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలైనా మంత్రి రామచంద్రారెడ్డితో వైరాన్ని కొనసాగిస్తూనే వచ్చారు. మంత్రికి పోటీగా పుంగనూరులో పలు కార్యక్రమాలు చేయడం మొదలుపెట్టారు. నేను లోకల్ అంటున్న రామచంద్ర?ఈమధ్య కాలంలో మరింత దూకుడు పెంచారు. గత ఏడాది సెప్టెంబర్ లో ఏకంగా పుంగనూరులో 170 కంపెనీలను ఆహ్వానించి 12 వేలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సన్నాహాలు చేయడంతో పెద్ద వివాదమే నడిచింది. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో మేళా ఆగిపోయింది. తిరిగి డిసెంబర్ లో రైతుభేరి పేరుతో మంత్రి పెద్దిరెడ్డిని టార్గెట్ చేసిన రామచంద్ర యాదవ్ ఏకంగా ఆయన సొంత మండలం సదుంలో కార్యక్రమానికి పిలుపునిచ్చి ఉద్రిక్త పరిస్థితులకు రణం అయ్యారు. సదుంకు వెళ్లకుండా రామచంద్ర యాదవ్ ను పోలీసులు అడ్డుకోవడం, అదే రోజు వైసీపీ కార్యకర్తలు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేయడం సంచలనం రేపింది. ఈ నేపథ్యంలోనే మంత్రి పెద్దిరెడ్డిని టార్గెట్ చేస్తూ తన రాజకీయ కార్యకలాపాలను ఢిల్లీకి మార్చారు రామచంద్ర యాదవ్. పెద్దిరెడ్డిపై ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేసిన రామచంద్ర యాదవ్ ఏకంగా తనకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసి

జ+ కేటగిరి సెక్యూరిటీని సాధించుకోగలిగారు. ఈ ఏడాది జనవరి నుంచి వైప్లస్ భద్రత తో మంత్రి పెద్దిరెడ్డిని ఢీకొడుతున్న రామచంద్ర యాదవ్ పుంగనూరులో దూకుడును ప్రదర్శించే ప్రయత్నం చేస్తునే ఉన్నారు. పుంగనూరు ప్రాంతంలో చేపట్టిన మూడు ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసిన రామచంద్ర యాదవ్ వాటి పరిశీలనకు వెళ్లడం కూడా వివాదాస్పదంగా మారింది. పోలీసులు అడ్డుకోవడంతో ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించేందుకు ఏకంగా హెలికాప్టర్ సర్వే చేసి రామచంద్ర యాదవ్..పబ్లిక్‌లో హాట్ టాపిక్‌గా మారారు. ఏపీ రాజకీయాల్లో రామచంద్ర యాదవ్ అనే ఈ రామబాణాన్ని ఎవరు సంధించారో తెలియకపోయినా? మంత్రి పెద్దిరెడ్డి ఏకైక లక్ష్యంగా ఆయన పొలిటికల్ ఫైట్ చేస్తున్నారు. ఆయనపై గల్లీ నుంచి ఢిల్లీ దాకా తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత నెలలో భారత చైతన్య యువజన పార్టీ పెట్టి? ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఉన్న పెద్దిరెడ్డిని ముప్పుతిప్పలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈసారి పెద్దిరెడ్డిని ఓడించకపోతే పుంగనూరు ప్యాలెస్ వదిలేసి వెళ్లిపోతానంటూ ఈయన ఛాలెంజ్ కూడా చేశాడని జనం చెవులు కొరుక్కుంటున్నారు. ఈ బీసీవై వ్యూహం ఏంటో, రామచంద్ర యాదవ్ రాజకీయమేంటో పూర్తిగా తెలియాలంటే మరికొన్నాళ్లు వెయిట్ అండ్ వాచ్ అంటున్నారు విశ్లేషకులు.

# 10 నుంచి మూడో విడత యాత్ర

విశాఖపట్టణం, ఆగస్టు 4,ఈ నెల 10వ తేదీ నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర మూడో విడత ప్రారంభం కాబోతుంది. విశాఖపట్నం నగరంలో ఈ యాత్ర మొదలవుతుంది. అదే రోజు పట్టణంలో వారాహి వాహనం నుంచి సభ నిర్వహిస్తారు. ఇదే నెల 19వ తేదీ వరకూ ఈ యాత్ర సాగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్రలో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు, విశాఖలో చోటు చేసుకొంటున్న భూకబ్జాలకు సంబంధించిన అంశాలపై పవన్ కల్యాణ్ చర్చిస్తారు. విశాఖపట్నం నుంచి ప్రారంభమయ్యే టూర్ ఉమ్మడి జిల్లాలో పలు నియోజకవర్గాల్లో కొనసాగనుంది ఏయే నియోజకవర్గాల్లో పర్యటించేది త్వరలో ప్రకటిస్తామని జనసేన వర్గాలు తెలిపాయి. గత ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లా గాజువాక నుంచి పవన్ పోటీ చేసి ఓడిపోయారు. ఈ జిల్లాలో జనసేనకు కేడర్ కూడా బాగానే ఉంది. దీంతో విశాఖ నుంచి టూర్ మొదలుపెట్టాలని పవన్ నిర్ణయించారు. ఇదిలా ఉంటే.. వారాహి విజయ యాత్ర ద్వారా జనసేన లో కొత్త ఊపు తెచ్చారు పవన్ కళ్యాణ్. మొదటి విడతలో 10 నియోజకవర్గాలు,రెండో విడతలో 5 నియోజకవర్గాల్లో పర్యటించారు. మూడో విడతలో కూడా ఇదే తరహాలో ముందుకెళ్లనున్నారు. ఆగస్ట్ 10వ తేదీన విశాఖపట్నంలో వారాహి వాహనం నుంచి బహిరంగ సభ లో పాల్గొంటారు పవన్ కళ్యాణ్. యాత్రలో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు, విశాఖలో చోటు చోటు చేసుకొంటున్న భూకబ్జాలకు సంబంధించిన పరిశీలనలు ఉంటాయని జనసేన పార్టీవర్గాలు తెలిపాయి. ప్రభుత్వం పర్యావరణాన్ని ధ్వంసం చేసిందంటున్న పవన్ కళ్యాణ్. ఆయా ప్రాంతాలను సందర్శించనున్నారు. విశాఖలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర లో పలు నియోజకవర్గాల్లో పవన్ బహిరంగ సభలు ప్లాన్ చేస్తున్నారు. మూడో విడత యాత్ర విజయవంతం చేయడంపై ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులతో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ భేటీ అయ్యారు. మొదటి రెండు విడతల కంటే మూడో విడత మరింత భారీగా నిర్వహించాలని నాయకులకు సూచించారు. జనసైనికులు,వీరమహిళలు కలిసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మనోహర్ తెలిపారు. మొదటి రెండు విడతల యాత్రలో ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు జనసేన చీఫ్. ఆయా నియోజకవర్గాల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలపై పలు ఆరోపణలు చేశారు. ఇక సీఎం జగన్ పై ఒంటి కాలితో లేచారు పవన్ కళ్యాణ్. మూడో విడతలో ప్రభుత్వంపై విమర్శల స్థాయిని మరింత పెంచుతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా వలంటీర్ల విషయంలో పవన్ వ్యాఖ్యలు. ఆ తర్వాత పవన్‌ను ప్రాసిక్యూట్ చేయాలంటూ జీవో ఇవ్వడం వంటి అంశాలను మూడో విడతలో లెవనెత్తుతారని అంటున్నారు. ఢిల్లీ పర్యటనలో బీజేపీ పెద్దలతో భేటీ తర్వాత మౌనంగా ఉన్నారు పవన్. బీజేపీతో చెలిమి, టీడీపీతో పొత్తుల వ్యవహారంపై కూడా ఈ యాత్రలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తానికి పవన్ వారాహి యాత్ర షెడ్యూల్ విడుదలతో మరోసారి వైసీపీ-పవన్ మధ్య మాటల యుద్ధం జరిగే అవకాశం కనపడుతుందిపర్యావరణాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాలను పవన్ కల్యాణ్ సందర్శిస్తారు. అలాగే విశాఖలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంతకు ముందే వారాహి విజయ యాత్ర మూడో విడతకు సంబంధించి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్.. మూడు కమిటీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. యాత్ర నిర్వహణలో జాగరూకతతో ఉండాలని సూచించారు.

# ముందస్తు అడుగులు పడుతున్నాయా

విజయవాడ, ఆగస్టు 4, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి వచ్చే మార్చిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ ఎప్పటికప్పుడు ముందే ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం ఊపందుకుంటూనే ఉంది. అయితే డిసెంబర్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఏపీ ఎన్నికలు జరగాలంటే.. ఏపీ అసెంబ్లీని సీఎం జగన్మోహన్ రెడ్డి రద్దు చేయాల్సి ఉంటుంది. కానీ సీఎం జగన్ ముందస్తుకు వెళ్లే ఆలోచన లేదని చాలా కాలంగా చెబుతూ వస్తున్నారు. కానీ రాజకీయ పార్టీలు మాత్రం నమ్మడం లేదు. మరో వైపు ఎన్నికల సంఘం కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఏపీలో సన్నాహాలు ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్‌లో జరగాల్సి ఉంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. గత వారమే అన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లును నియమించింది. సుదీర్ఘ కాలంగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేయమని ఆదేశించింది. ఆ మేరకు బదిలీల ప్రక్రియను దాదాపుగా పూర్తి చేశారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహాలు అసెంబ్లీ ఎన్నికల తర్వాత చేస్తారు. కానీ ఏపీలో మాత్రం.. అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. ఏకంగా రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించేశారు. డిసెంబర్ లో జరిగే తెలంగాణ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించిన కొద్ది రోజుల్లోనే ఏపిలోనూ నియమించడం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సంఘం ఏపీలోనూ ఎన్నికల ఏర్పాట్లు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జగన్ రెడ్డి ముందస్తు ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ తో సంప్రదించారని.. గతంలో పవన్ కల్యాణ్ అరోపించారు. అందులో భాగంగానే అసెంబ్లీని రద్దు చేయకుండానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేశారన్న అనుమానాలు మొదలయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం విశాఖలో సమావేశం నిర్వహించింది. ఓటర్ల జాబితా గురించి అని హైలెట్ అయింది కానీ.. ఎన్నికల సన్నద్ధత గురించి ప్రధానంగా చర్చించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు ఉండకూడదని ఆదేశించారు. అసెంబ్లీని సీఎం జగన్ రద్దు చేస్తేనే అధికారికంగా ఎన్నికల ప్రక్రియను ఈసీ ప్రారంభిస్తుంది. కానీ ఓటర్ల జాబితాపై అనుమానాలు.. ఫిర్యాదులు వెల్లువెత్తున్న సమయంలో నెల రోజుల్లో ఓటర్ల జాబితాను తప్పుల్లేకుండా మార్చేందుకు ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టారు. అంటే ఓటర్ల జాబితా కూడా రెడీ అయినట్లే. రిటర్నింగ్ ఆఫీసర్లను కూడా నియమించారు. అంటే.. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించేలోపు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీని రద్దు చేసినా.. ఎన్నికలు నిర్వహించాడనికి ఈసీ రెడీగా ఉందన్నమాటే. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆ దిశగానే ఉన్నాయన్నది ఎక్కువ మంది అభిప్రాయం.

# గన్నవరంలో ఆగని పంచాయితీ

విజయవాడ, ఆగస్టు 4, వైఎస్ఆర్‌సీపీలో గన్నవరం సీటు వివాదం అంతకంతకూ ముదురుతోంది. తాను జగన్ తోనే వైసీపీలోనే ఉన్నానని గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. వైసీపీ నుంచే సీటు ఇస్తారని ఆశిస్తున్నానని.. అమెరికా నుంచి తీసుకు వచ్చి జగన్ నన్ను క్రాస్ రోడ్డులో నిల్ఫో పెడతారని నేను అనుకోవటం లేదని వివరించారు. జగన్, వైసీపీ అధిష్టానం నాకు అన్యాయం చేస్తారని అనుకోవటం లేదని.. గత ఎన్నికల్లో నేనే ఇక్కడ నుంచి పోటీ చేశానని గుర్తు చే శారు. గన్నవరం వేరే సీటు వారికి ఇచ్చామని ఇంకా ప్రకటన చేయలేదు కదా అని యార్లగడ్డ ప్రశ్నిస్తున్నారు. వల్లభనేని వంశీకే అక్కడ వైసీపీ టిక్కెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతూండటంపై ఆయన స్పందించారు. తాను టీడీపీలో నేను జాయిన్ అవుతా అనేది సోషల్ మీడియా ప్రచారం మాత్రమేనని యార్లగడ్డ వెంకట్రావు అంటున్నారు. పెనమలూరు సీటు ఇస్తా అని జగన్ అంటే నేను ఇండియా వచ్చాను?తర్వాత గన్నవరం సీటు నుంచి జగన్ పోటీ చేయమని చెబితే అక్కడ నుంచి పోటీ చేసానని వివరించారు. గన్నవరం లో వైసీపీని పటిష్టం చేశానని.. రిగ్గింగ్, దొంగ ఇళ్ళ పట్టాల కారణంగా ఓటమి పాలయ్యాని చెప్పారు వైసీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు. నేను గెలిచి ఉంటే నియోజక వర్గానికి ఈ ఖర్మ ఉండేది కాదని.. కొన్ని కారణాలతో గన్నవరంలో రాజకీయాలకు దూరంగా ఉన్నా తప్ప నియోజక వర్గానికి కాదన్నారు. జగన్ నాకు గన్నవరం అనే పెద్ద కుటుంబాన్ని ఇచ్చారని తెలిపారు వైసీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు. అయితే గన్నవరం నియోజకవర్గం సీటు తనదేనని శాసన సభ్యుడు వల్లభనేని వంశీ చెబుతున్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తనకు స్వయంగా హామీ ఇచ్చారని చెబుతున్నారు. స్దానిక నాయకత్వం పార్టీ కి వ్యతిరేకంగా కార్యకలాపాలను నిర్వహించటం సమంజసం కాదని వంశీ గతంలో బహిరంగంగా వ్యాఖ్యానించారు. అయితే తెలుగు దేశం పార్టి టిక్కెట్ పై గెలిచిన వంశీ, ఎన్నికల తరువాత పార్టీ మారి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలో చేరటం తో వివాదానికి కారణం అయ్యింది. వంశీకి సీటు ఇస్తే ఎట్టి పరిస్దితుల్లో తాము సహకరించేది లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో పార్టీల్లో నేతల మధ్య విభేదాలు బయట పడట కామన్ గా జరుగుతుంటాయి. అయితే అధికార పార్టీలో గ్రూపుల గోల ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. అటు మంత్రి జయరాం నియోజకవర్గంలో కూడ అదే సీన్ కనిపిస్తోంది. కపట్రాళ్ల బొజ్జమ్మ మంత్రి నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉండటం పార్టీలో చర్చకు దారితీసింది. ఇటీవలే కపట్రాళ్ళ ఫ్యామిలీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఇలా వరుసగా వివాదాలు నెలకొంటున్న నేపద్యంలో పార్టీలో పరిస్దితులు పై అధి నాయకత్వం ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టింది.

# తిరుపతిలో నలుగురు అమ్మాయిలు మిస్సింగ్

తిరుపతి, ఆగస్టు 4, ఒకే రోజు నలుగురు అమ్మాయిల మిస్సింగ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కలకలం రేపుతోంది. జిల్లాలోని వేరు వేరు ప్రాంతాల్లో అమ్మాయిలు కనబడకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. అమ్మాయిల మిస్సింగ్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి జిల్లా నారాయణవనంకు చెందిన మౌనిక బుధవారం రాత్రి నుండి కనిపించడం లేదు. ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకడంతో పాటు బంధువుల ఇంటికేమైనా పోయిందేమోనని కుటుంబ సభ్యులు ఆరా తీశారు. ఎక్కడా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఇక చిత్తూరు పట్టణంలోనూ ఇలాగే మరో యువతి కనిపించకుండా పోయింది. చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే రితిక గురువారం నుండి కనిపించడం లేదు. ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదే చిత్తూరు జిల్లా వి.కోట ప్రాంతానికి చెందిన కోమల, పుంగనూరుకు చెందిన ఝాన్సీ కూడా బుధవారం నుంచి కనిపించడం లేదు. ఇలా ఒకేరోజు నలుగురు అమ్మాయిలు మిస్సవడం అనేక అనుమానాలకు రేకెత్తిస్తోంది. అమ్మాయిలను ఎవరైనా కిడ్నాప్ చేసి ఏదైనా అఘాయిత్యానికి పాల్పడ్డారా? లేక అమ్మాయిలే ఎక్కడికైనా వెళ్ళారా? ఏదైనా ప్రమాదంలో చిక్కుకున్నారా? అన్న అనేక అనుమానాలు కలుగుతున్నాయి. బిడ్డలు కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఈ అమ్మాయిల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అమ్మాయిల వివరాల పంపించి అలెర్ట్ చేశారు. నలుగురు అమ్మాయిలను క్షేమంగా ఇంటికి చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు గ తెలిపారు.

## ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులుగా నాడిగేని నరసింహులు



కోసిగి, ఆగస్టు 02 (విభారే న్యూస్) ఆర్లబండ సహకార సంఘం నూతన అధ్యక్షులుగా మండల సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు బాధ్యతలు చేపట్టిన అనంతరం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని వారి స్వగృహంనందు మర్యాదపూర్వకంగా కలిసి కోసిగి మండల నాయకుల సమక్షంలో శాలువా కప్పి గజమాలతో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని నాడిగేని నరసింహులు సత్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, రైతులకు అందుబాటులో ఉంటూ, సేవలందించాలని అర్లబండ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాడిగేని నరసింహులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఎంపీపీ ఈరన్న, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మంగమ్మ, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యరాజు, ఆదినారాయణ శెట్టి, చెన్న బసవ ,చూడి బసిరెడ్డి, నాడిగేని నాగరాజు తో పాటు మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## నేడు సంకష్టహర చతుర్థి సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు.



కర్నూలు ఆగష్టు 04 విభారె న్యూస్.అధిక శ్రావణ మాస కృష్ణ చవితి 05-08-2023 శనివారం సంకష్టహర చతుర్థి ఈ రోజున మహా గణపతి స్వామి వారిని పూజించడం ద్వారా సకల అభీష్టాలు చేకూరుతాయి ఈ రోజున సంకష్టహర చతుర్థి వ్రతం ఆచరిస్తే మన సంకటాలు తొలగిపోతాయి. ఈరోజున స్వామివారికిఅభిషేకాలు జరుగును.ఉదయం 10: 30 గంటలకు మహాగణపతి హోమం జరుగును.సాయంకాలం 6:30 గంటలకు సంకటహర చతుర్థి వ్రతం జరుగును.పంచామృత అభిషేకం 200/-గణపతి హోమం 3500/-హోమ సంకల్పం 116 /-సంప్రదించవలసిన వారుప్రహ్లాద శర్మ8985806794గూగుల్ పే, ఫోన్ పే8896123777.

## అగ్ని మాపక శాఖ ఆవరణలో పెట్రోలు బంకు ప్రారంభం



నంద్యాల పట్టణంలోని టేక్కే పరిధిలో గల అగ్నిమాపకశాఖ పోలీస్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపక శాఖ వారు ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్ ఎపి స్టేట్ ఫైర్ సర్వీసు పీవి సునీల్ కుమార్ . నంద్యాల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ రఘువీర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు జిల్లా పోలీస్ సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అగ్నిమాపక శాఖ వారు ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం నందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఏపీ స్టేట్ ఫైర్ సర్వీస్ పీవి సునీల్ కుమార్ ఐపిఎస్ గారితో పాటు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె రఘువీర్ రెడ్డి ఐపీఎస్ డీఎస్పీ సీఐలు ఎస్సై లు పాల్గొన్నారు.



# మెడికల్ మాఫియాను అరికట్టాలి

## జిల్లా వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్




కర్నూలు, ఆగష్టు 4 విభారె న్యూస్ :జిల్లావ్యాప్తంగా ముఖ్యంగా కర్నూల్ నగరంలో రోజు రోజుకు పెట్రేగిపోతున్న మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డిఎం హెచ్ ఓ కార్యాలయం ముందు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి బాబయ్య అధ్యక్షత వహించగా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిషన్న లు మాట్లాడుతూ జిల్లా వైద్య అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో పదుల సంఖ్యలో డైయాగ్నోస్టిక్స్ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా అవసరం ఉన్నా లేకున్నా డాక్టర్లకు కమిషన్లు ఆశ చూపి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మారుతా ఉన్న వీటి పైన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు చిన్న చిన్న జబ్బులతో హాస్పిటల్ కి వచ్చే అమాయకమైన ప్రజలకు కొంతమంది ప్రవేట్ డాక్టర్లు స్కానింగ్ సెంటర్ వాళ్ళిచ్చే కమిషన్ల కక్కుర్తి పడి అవసరం లేకపోయినా ప్రజలకి స్కానింగ్లో రాస్తూ వేలకు వేలు దండుకుంటున్నారన్నారు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ప్రసవాల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలను అనేక భయభ్రాంతులకు గురి చేస్తూ సాధారణ ప్రసవాలను సైతం సిజరిన్లు ఆపరేషన్ చేసి ఐసీయూ బిల్లు,రూమ్ బిల్లు, డ్యూటీ డాక్టర్ చార్జ్, బెడ్డు బిల్లు అంటూ వేలకు వేల దండుకుంటున్నారని వారి విమర్శించారు ఇలాంటి వాటి పైన ఎప్పటికప్పుడు తనిఖీలు చేయవలసిన ఇలా వైద్యాధికారులు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు ఇచ్చే ముడుపులకు ఒక కక్కుర్తి పడి పేద ప్రజల ఆరోగ్య సమస్యలను గాలికి వదిలేస్తున్నారని వారు విమర్శించారు ఇప్పటికైనా డిఎం హెచ్ఓ విధుల పట్ల అలస్వతం వీడి ఇలాంటి స్కానింగ్ సెంటర్లు హాస్పిటల్ లపై చర్యలు తీసుకుని పేద ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అంతే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో డిఎం హెచ్ఓ అవినీతి అక్రమాల పైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు కృష్ణ, కాశీం, హుస్సేన్ భాష,బాబా ఫక్రుద్దీన్,సురేష్ యాదవ్,కుమారు,శివ, చాందు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల, కార్మికుల గుండెల్లో ఎల్లకాలం స్థిరస్థాయిగా గుర్తుండే వ్యక్తి కామ్రేడ్ టి. షడ్రక్ .

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి .నిర్మల.





కర్నూలు, ఆగష్టు 4 విభారె న్యూస్ :ప్రజా, కార్మిక సమస్యలపై నిరంతరంపోరాటాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి టి. షడ్రక్. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి నిర్మల కార్మికులకు పిలుపునిచ్చారుసిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు, కర్నూలు జిల్లా మాజీ కార్యదర్శి అయిన టి షట్టర్ మూడో వర్ధంతిని రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల సంఘం న్యూ సిటీ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. మహమ్మద్ రఫీ అధ్యక్షతన స్థానిక కొత్త బస్టాండ్ ఏరియా నందు జరిగింది. షడ్రక్ మూడవవర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల సిపిఎం పార్టీ న్యూ సిటీ నగర కార్యదర్శి టి.రాముడు సిఐటియు న్యూ సిటీ నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా . షడ్రక్ సతీమణి అన్నపూర్ణమ్మ షడ్రక్ కుమారుడు ప్రముఖ వైద్యుడు టి వినోద్ హాజరై టీ షడ్ర క్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఐక్యత కోసం షడ్రుగారు నిరంతరం పోరాటాలు నిర్వహించారని ప్రజా ,కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజల, కార్మికుల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచారని వారన్నారు టీ.షడ్రక్. కార్పొరేటర్ గా కొనసాగే సమయంలో ప్రజల ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలపై మున్సిపల్ సమావేశాల్లో గలమెత్తి ప్రజాసమస్యలు వివరించి వాటి పరిష్కారం చేసేవాడని వారు కొనియాడారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై షడ్రక్ నెలరోజుల పాటు పాదయాత్ర నిర్వహించి ప్రజల అభిమానాన్ని చూడకున్నారని వారన్నారు రోడ్ సైడ్ చిన్న వ్యాపారస్తుల పై పోలీసు అధికారులు మున్సిపల్ అధికారుల దాడులను వ్యతిరేకించి వారికి అండగా నిలిచారని వారన్నారు. షడ్రక్ మన మధ్య లేకపోయినా వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ నగర అధ్యక్షులు ఎస్ హుస్సేన్. చిన్న వ్యాపారస్తులు సంఘం అధ్యక్షులు. గోపాల్ సంఘం సహాయ కార్యదర్శి గౌస్, సంఘ నాయకులు మళ్లీ,శ్రీనివాసులు, ప్రసాద్, ఎస్ గోపాల్ , హుస్సేన్ సాహెబ్,అశోక్, చాంద్. కార్యకర్తలు పాల్గొన్నారు

## సమిష్టి సహకారంతో శ్రావణమాసం ఉత్సవాలను జయప్రదం చేద్దాము. - సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులకు తెలిపారు.



కౌతాళం ఆగష్టు 04 విభారె న్యూస్.జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి( నరసింహస్వామి) శ్రావణమాసం ఉత్సవాలను అన్ని శాఖల సమిష్టి సహకారంతో జయప్రదం చేద్దామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక కాలక్షేప మంటపంలో ఉత్సవాల నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి సెప్టెంబర్ నెల 14వ తేదీ వరకు స్వామి ఉత్సవాలు నెల రోజులపాటు జరుగుతాయన్నారు. స్వామి దర్శనార్థం ఒక్క ఆంధ్ర ప్రదేశ్ నుండే కాక కర్ణాటక, తెలంగాణ ,మహారాష్ట్ర నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని,కావున భక్తులకు దైవ దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు. పారిశుద్ధ్యం ట్రాఫిక్ వంటి సమస్యల పైన దృష్టిని సాదించాలన్నారు.తుంగభద్ర దిగువ కాలువ వద్దా భక్తులకు పుణ్యస్నానం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.విద్యుత్, రవాణా విషయాలలో ఇబ్బందులు తరతకుండా చూడాలన్నారు.భక్తుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు,108 అంబులెన్స్ ను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆయా శాఖల అధికారులు ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నెరవేర్చి ఉత్సవాలను విజయవంతం చేద్దాం అన్నారు.భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేశారన్నారు.స్వామి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.అనంతరం ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాసం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాలక మండలి ఈ సమావేశంలో పాలక మండలి చైర్మన్ నాగరాజు గౌడ్,ఆలయ కార్య నిర్వహణ అధికారి వాణి, మండల పరిషత్ అధ్యక్షుడు అమరేష్, తాసిల్దార్ రామేశ్వర్ రెడ్డి, కోసిగి సీఐ ఏరిశావలి, ప్రధాన అర్చకుడు వీరప్ప స్వామి, కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానానికి హైదరాబాద్ వాస్తవ్యుల విరాళం.




శ్రీశైలం ఆగష్టు 04 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అన్న ప్రసాద వితరణ కు గాను రు.1,05,000 లు హైదరాబాద్ వాస్తవ్యులు విన్నకోట సూర్య శంకర శ్రీనివాస్ వారు విరాళాల కేంద్రం పర్యవేక్షకులు ఎ. నాగరాజుకు అందజేశారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి లడ్డు ప్రసాదమును అందజేశారు. స్వామివారి చిత్రపటంను అందజేసి దృశ్యాలువతో సత్కరించారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు టౌన్ ఆగష్టు 4 విభారె న్యూస్:-పెండింగ్ లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా చేసి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 2019 ఫిబ్రవరి 1 నుండి విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఈపీఎఫ, జిపిఎఫ్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులను క్రమబద్ధీకరించి పెండింగ్ లో ఉన్న డి.ఎ. బకాయిలను వెంటనే చెల్లించాలని, ఏకసభ్య కమిషన్ను రద్దుచేసి పిఆర్సి 2002ను వెంటనే అమలు చేయాలని అందరికీ సమానంగా ఒకే మాస్టర్ స్కేల్ను వర్తింప చేయాలన్నారు. తక్షణమే విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించలని, లేనిపక్షంలో వారితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు సకాలంలో పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

### ఏఐటీయూసీ హెచ్చరిక

కర్నూలు, ఆగష్టు 4 విభారె న్యూస్ : కర్నూల్ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేయుచున్న పారిశుద్ధ కార్మిక దీర్ఘకాలిక సమస్యలను సకాలంలో పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునియప్ప మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు శుక్రవారం నాడు ఏఐటిసి పారిశుద్ధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ భారతీయ వినతిపత్రి ఇవ్వడం జరిగింది సందర్భంగా ఎస్ మునియప్ప కర్నూల్ నగర పాలక సంస్థలు పారిశుద్ధ కార్మికుల దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు ఆవేదన చెందారు నిత్యం పారిస్త కార్మికులు పనిచేస్తూ నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు చిన్న పార్టీ సమస్యలకు పరిష్కరించడంలోని మునిసిపల్ అధికారులు తీ హాలో సత్యం వహిస్తున్నారని విమర్శించారు పలుమార్లు కార్మికుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రైతుల లేకుండా పోయిందని ఆరోపించారు పర్మినెంట్ కార్మికులకు టైం స్కేల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న గత రెండు సంవత్సరముల ఇంఫాం చిట్టింగ్ బట్టలు చార్జీలు కొబ్బరి నూనె సబ్బులు చెప్పులను తక్షణమే ఇప్పించాలని లిరిదర్ కార్మికులకు ఔర్సింగ్ కార్మికులకు ఇన్ఫార్మలు బట్టలు కొబ్బరి నూనె సబ్బులు చెప్పులు ఇప్పించాలని పరిశుద్ధ కార్మికులకు కృష్ణమూర్తి ఏ కృష్ణమూర్తి మహాదేవరావు శ్రీనివాస్ లకు దేవర్గా ప్రమోషన్ ఇప్పించాలని విద్యాహరతో పెట్టి హెల్త్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇప్పించాలని పర్మిట్ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ వ్యతిరాన్ని తక్షణ ఇప్పించాలని ఏపీ ఎల్ఐసి బాండ్లను ప్రధానమంత్రి పోస్ట్ ఆఫీస్ పాండ్లను ఇవ్వాలని అలాగే పర్మెంటు కార్మికులకు ప్రతి ఆదివారం పూర్తి రోజులకు తుమ్మ చెల్లవు ఇవ్వాలని కమిషన్ కోరినట్లు తెలిపారు కార్మికుల సమస్యలు సకాలంలో పరిష్కరించకుంటే రారున రోజుల్లో ఉద్యమిస్తామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్ల మద్దిలేటి మున్సిపల్ నాయకులు సాయి శివకుమార్ మాదన్న రామకృష్ణ షాలు పాల్గొన్నారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**